ఆదాబ్ హైదరాబాద్
www.aadabhyderabad.in
తెలుగు దినపత్రిక

Date:22/07/2023

# అనాధ గృహ విద్యార్థి చరణ్ కుమార్ రెడ్డికి గోల్డ్ మెడల్




ఎల్బీనగర్ 21 జూలై (ఆదాబ్ హైదరాబాద్):ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా పరేడ్ గ్రౌండ్లో జరిగిన 2023 నేషనల్ క్రాస్ బౌ షూటింగ్ ఛాంపియన్ షిప్ 23 సంవత్సరాల లోపు కేటగిరీ ( నేషనల్ క్రాస్ బౌ షూటింగ్ ఛాంపియన్షిప్ ) పోటీలలో ఎల్ బి నగర్ లోని అనాధ విద్యార్థి గృహ విద్యార్థి కే.చరణ్ కుమార్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ జాతీయ గోల్డ్ మెడల్ షూటింగ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ క్రాస్ బౌ షూటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రజత్ విజ్ చేతుల మీదుగా చరణ్ కుమార్ రెడ్డి అందుకున్నాడు. ఈ సందర్భంగా అనాధ గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ మాట్లాడుతూ, చరణ్ కు అనాధ విద్యార్థి గృహం భోజన,వసతి, అన్ని విద్యా సౌకర్యాలు కల్పించగా, ఇంటర్మీడియేట్ లో 86 % , డిగ్రీ మొదటి, రెండవ సంవత్సరం వరకు 92% తో ఉత్తీర్ణుడై, మూడవ సంవత్సరం చదువుతూ (ఆరోరా డిగ్రీ కళాశాలలో ఉచిత ప్రవేశం కల్పించగా) ఇటు చదువుల్లో అద్భుతంగా రానిస్తూ, అటు షూటింగ్ పోటీలలో విజయాలు సాధిస్తూ, జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. చరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికే బంగారు పథకం సాధించడం మా అనాధ విద్యార్థి గృహానికి గర్వకారణమని, అందుకే అతడిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నానని రాజేష్ తెలియచేశారు. చరణ్ కుమార్ రెడ్డి ఈ గోల్డ్ మెడల్ సాధించడంతో ప్రపంచ క్రాస్ బౌ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023 అక్టోబర్ నెలలో ఉత్తర ప్రదేశ్ ఆగ్రాలోనీ ఏకలవ్య స్టేడియంలో జరగబోయే ప్రపంచ స్థాయి షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు సరాసరిగా అర్హత సాధించాడని అనాధ గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ ఆనందం వ్యక్తం చేశారు.